


# సాక్షి హైదరాబాద్

ఆదివారం । 11 । ఆగస్టు । 2024






**గుర్తు'పెట్'కునేలా..**
డాగ్, క్యాట్, రాబిట్, పక్షులు వంటి జీవుల అంత్యక్రియల కోసం పా(పీఏడబ్ల్యూ) మెమరీస్ పేరిట గోపన్‌పల్లిలో అత్యాధునిక వసతులతో శ్మశానవాటిక ఏర్పాటు చేశారు. - సిటీప్లస్‌లో



**ఫ్రీ.. హెయిర్ కటింగ్..**
అనాథ శరణాలయాల్లోని పిల్లలు, వృద్ధాశ్రమాల్లోని వృద్ధులకు ఉచితంగా హెయిర్ కటింగ్ చేస్తున్నాడు ఇబ్రహీంపట్నానికి చెందిన రాకేశ్ చేరియాల. - సిటీప్లస్‌లో

**గరిష్టం/కనిష్టం**
**32.0/24.0**

**వాతావరణం**
నగరంలో ఆదివారం ఆకాశం మేఘావృతమై ఉంటుంది. సాయంత్రం లేదా రాత్రిపూట చిరు జల్లులు పడొచ్చు. గరిష్టంగా 32, కనిష్టంగా 24 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయి.

## 'మహాలక్ష్మి' రాకతో పురుష ప్రయాణికులు తగ్గుముఖం



### గ్రేటర్‌లో 40 శాతానికి పడిపోయిన మేల్‌ప్యాసింజర్స్

- ప్రయాణికుల సంఖ్యను పెంచేందుకు ఆర్టీసీ వినూత్న ప్రయత్నం
- ఒక్కో డిపోకు అదనంగా రోజుకు రూ.లక్ష లక్ష్యంగా కార్యాచరణ
- సిబ్బందిపై ఒత్తిడి పెంచడం పట్ల కార్మిక సంఘాల ఆందోళన

# మగాళ్లూ.. బస్సెక్కరూ!



**సాక్షి, సిటీబ్యూరో:**

ఆర్టీసీ బస్సు ప్రయాణం బెంబేలెత్తిస్తోంది. సిటీ బస్సుల్లో పయనించేందుకు పురుష ప్రయాణికులు వెనకడుగు వేస్తున్నారు. 'మహాలక్ష్మి' రాకతో మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు మహిళలతో కళకళలాడుతున్నాయి. ఉదయం, సాయంత్రం రద్దీ వేళల్లో సిటీ బస్సుల్లో ప్రయాణం దాదాపు అసాధ్యంగా మారింది. దీంతో పురుష ప్రయాణికుల సంఖ్య తగ్గుముఖం పట్టింది. ఒకప్పుడు బస్సుల్లో మూడొంతుల మగ ప్రయాణికులతో కనిపించే రద్దీ ఇప్పుడు మహిళలతో నిండుగా పరుగులు తీస్తోంది. మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడంతో ఆర్టీసీకి ఆదాయం పెరిగింది. కానీ ప్రభుత్వం రీయింబర్స్ రూపంలో చెల్లిస్తుండడంతో ఆర్టీసీకి నగదు రూపంలో వచ్చే ఆదాయం భారీగా పడిపోయింది. దీంతో టికెట్ కొనుగోలు చేసి ప్రయాణించే మగ ప్రయాణికుల సంఖ్యను పెంచుకొనేందుకు ఆర్టీసీ వినూత్న పంథాలో ముందుకు వెళ్తోంది. ప్రతి డిపోలో రోజుకు రూ.లక్ష అదనపు ఆదాయమే లక్ష్యంగా కండక్టర్లు, డ్రైవర్లను కార్యోన్ముఖులను చేస్తోంది. యాజమాన్యం ఒత్తిడి కారణంగా అదనపు ఆర్జన కోసం కండక్టర్లు, డ్రైవర్లు 'రూ.లక్ష లక్ష్యంగా' మగప్రయాణికుల వేటలో పడ్డారు. ప్రధాన బస్టాపుల్లో బస్సుల కోసం ఎదురు చూసే మగ ప్రయాణికులను 'బస్సెక్కండి ప్లీజ్' అంటూ ఆహ్వానించడం ఆసక్తికరమైన పరిణామం.

### మూడొంతుల ప్రయాణికులు మహిళలే..

గ్రేటర్ హైదరాబాద్‌లోని 29 డిపోల పరిధిలో ప్రతిరోజూ సుమారు 2,800 బస్సులు ప్రయాణికులకు రవాణా సదుపాయాన్ని అందజేస్తున్నాయి. వీటిలో ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లు 1,800కు పైగా ఉంటాయి. మెట్రో డీలక్స్, మెట్రో లగ్జరీ బస్సుల సంఖ్య తక్కువగా ఉంటుంది. దీంతో అన్ని వర్గాల ప్రయాణికులు ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులపైనే ఆధారపడి ప్రయాణం చేస్తారు. ముఖ్యంగా ఉదయం ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో పని చేసే ఉద్యోగులు, స్కూళ్లు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులు, అధ్యాపకులు, వ్యాపారులు తదితర వర్గాలతో బస్సుల్లో రద్దీ ఉంటుంది. సాయంత్రం తిరిగి ఇళ్లకు వెళ్లే సమయంలోనూ బస్సులు కిక్కిరిసి ఉంటాయి. మరోవైపు మహిళా ప్రయాణికుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో సాధారణ ప్రయాణికుల సీట్లు సైతం వారితోనే నిండిపోతున్నాయి. చివరకు మొదటి ప్రవేశ ద్వారం ఫుట్‌బోర్డు సైతం మహిళలతో కిటకిటలాడుతోంది.

- సిటీ బస్సుల్లో ప్రస్తుతం ప్రతిరోజూ సుమారు 22 లక్షల మందికి పైగా ప్రయాణం చేస్తున్నారు. వారిలో 15 లక్షల మందికి పైగా మహిళలే ఉన్నట్లు అంచనా. కేవలం 7 లక్షల మంది మగవారు ఉన్నారు. మహాలక్ష్మి పథకానికి ముందు ఉన్న ప్రయాణికుల లెక్కలు ఇప్పుడు పూర్తిగా తారుమారయ్యాయి. 'కొన్నిసార్లు బస్సుల్లో నిల్చోవడం కూడా కష్టంగా ఉంటోంది. బస్సెక్కి దిగే వరకు సర్కస్ ఫీట్లు చేసినట్లవుతుంది.' అని కుషాయిగూడ ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ తెలిపారు. ప్రతిరోజూ అమీర్‌పేట్ వరకు రాకపోకలు సాగించడం కష్టంగా మారిందన్నారు.

**రూ.లక్ష లక్ష్యం ఎందుకంటే..**

'మొదటి నుంచి సిటీ ఆర్టీసీకి నష్టాలే. ఇప్పుడు 'మహాలక్ష్మి' పథకానికి ప్రభుత్వమే నిధులను అందజేస్తోంది. రోజువారీ అవసరాలు, బస్సుల నిర్వహణ, సిబ్బందికి ప్రోత్సాహకాలు వంటివి అందజేసేందుకు నగదు అవసరం. అందుకే ప్రతి డిపోలో రోజుకు ఒక రూ.లక్ష అదనంగా సంపాదించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం' అని ఆర్టీసీ అధికారి ఒకరు తెలిపారు. సాధారణంగా గతంలో ఉన్న విధంగా పురుష ప్రయాణికుల సంఖ్య ఎక్కువగా ఉంటే టికెట్లపై ఆశించిన స్థాయిలో ఆదాయం లభించేది. కానీ ఇప్పుడు వారి సంఖ్య తగ్గడంతో ఇబ్బందులు తలెత్తినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో వారి సంఖ్యను పెంచుకొనేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.

### సొంత వాహనాల వినియోగం..

మరోవైపు ఆర్టీసీ అధికారుల అంచనాల మేరకు మహాలక్ష్మి పథకం అమల్లోకి వచ్చిన తర్వాత పెరిగిన మహిళా ప్రయాణికుల రద్దీతో మగవారు సొంత వాహనాల వినియోగం వైపు మళ్లారు. ద్విచక్ర వాహనాల సంఖ్య ఇటీవల కాలంలో బాగా పెరిగింది. ఈ పరిణామాన్ని దృష్టిలో ఉంచుకొని పురుష ప్రయాణికుల సంఖ్యను పెంచుకొనేందుకు ఆర్టీసీ వినూత్న ప్రయత్నాలు మొదలుపెట్టింది. గతంలో 'జెంట్స్ స్పెషల్' బస్సులు నడిపేందుకు సన్నాహాలు చేపట్టారు. కానీ దీనిపై వ్యతిరేకత రావడంతో ఈ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. సీట్లపై 'స్త్రీలకు మాత్రమే' అని కనిపించే వాటి సంఖ్యను తగ్గించారు. పలు మార్గాల్లో మెట్రో లగ్జరీ బస్సులను అందుబాటులోకి తెచ్చారు.

**కండక్టర్లు, డ్రైవర్లపై తీవ్ర ఒత్తిడి..**

ఆర్టీసీ యాజమాన్యం తీవ్ర ఒత్తిడికి గురిచేస్తోంది. ఉచిత ప్రయాణసదుపాయం అభినందనీయమే. కానీ ప్రయాణికుల రద్దీ వల్ల బస్సులు నడపడం కష్టంగా మారింది. ఈ సమయంలో మగ ప్రయాణికుల సంఖ్యను మరింత పెంచాలంటూ ఒత్తిడి చేస్తున్నారు. కండక్టర్లు, డ్రైవర్లకు టార్గెట్లు విధిస్తున్నారు. తీవ్రమైన ఒత్తిడి మధ్య పని చేయడం వల్ల వారిలో అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయి.- ఇ.వెంకన్న, ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ చైర్మన్

## జేఎన్‌టీయూ జాబ్‌మేళాకు అనూహ్య స్పందన



జాబ్‌మేళాను ప్రారంభిస్తున్న బుర్రా వెంకటేశం తదితరులు

**కూకట్‌పల్లి:** జేఎన్‌టీయూ క్యాంపస్‌లో జేఎన్‌టీయూహెచ్, నిపుణ సొసైటీ, పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మెగా జాబ్‌మేళాకు నిరుద్యోగ యువత నుంచి అనూహ్య స్పందన లభించింది. జాబ్‌మేళాను జేఎన్‌టీయూ ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ బుర్రా వెంకటేశం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జాబ్‌మేళాలో పాల్గొన్న కంపెనీ నిర్వాహకులను ఉద్యోగాల గురించి, జీతభత్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాబ్‌మేళాలో యూనివర్సిటీ పరిధిలోని అన్ని ప్రైవేట్, అటానమస్, డిగ్రీ, ఇంటర్ విద్యార్థులు సుమారు 10 వేల మంది హాజరయ్యారు. సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, ప్రైవేట్ బ్యాంకులు, ఫార్మా కంపెనీలు, మేనేజ్‌మెంట్ సంస్థలు, ఐటీ కంపెనీలు, రాంకీ బిల్డర్స్ సంస్థ, వివిధ రంగాలకు చెందిన సంస్థలు పాల్గొన్నాయని యూనివర్సిటీ ఇంటరాక్షన్ డైరెక్టర్ డా.రజనీ తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ ట్రైనింగ్ ఎస్పీ మధుకర్‌స్వామి, రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు, జేఎన్‌టీయూహెచ్, డిప్యూటీ డైరెక్టర్ ప్రొఫెసర్ జి.సురేష్ కుమార్, లక్ష్మీకుమారి, సుభద్రారాణి, ఎం. రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

## 'బూమ్‌రూక్' చెరువులో అక్రమ కట్టడాల కూల్చివేత



**మైలార్‌దేవ్‌పల్లి:** శాస్త్రీపురం డివిజన్ పరిధిలోని బూమ్‌రూక్ ఉద్దవాల్ చెరువులో శనివారం అక్రమ కట్టడాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. ట్రైసిటీ పరిధిలో హైడ్రా విభాగం ఆధ్వర్యంలో బఫర్ జోన్‌లతో పాటు ఎఫ్‌టీఎల్ పరిధిలోని అక్రమ నిర్మాణాలను తొలగించారు. మొత్తం 6 భవనాలు, 2 ప్రహరీలను నేలమట్టం చేశారు. నిర్మాణంలో ఉన్న ఒక భవనం, అక్రమ లే-అవుట్లతో పాటు శివరాంపల్లిలోని ఊర్ల చెరువులో అక్రమ కట్టడాలను అధికారుల పర్యవేక్షణలో కూల్చివేశారు. అనుచరులతో కలిసి కూల్చివేతలను అడ్డుకునేందుకు యత్నించిన బహదూర్‌పురా ఎమ్మెల్యే ముబిన్‌ను పోలీసులు అరెస్టు చేసి కేశంపేట్ స్టేషన్‌కు తరలించారు. చెరువు ఎఫ్‌టీఎల్‌కు సంబంధించిన దాదాపు పది ఎకరాల స్థలాన్ని హైడ్రా విభాగం అధికారులు తిరిగి స్వాధీనం చేసుకున్నారు. చెరువులను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు.

# దోమలపై దండోరా!

## మలేరియా, డెంగీ జ్వరాలతో జర జాగ్రత్త

- పరిశుభ్రతతో సీజనల్ వ్యాధులు దూరం
- ప్రచార కార్యక్రమాల్లో జీహెచ్‌ఎంసీ
- హాట్‌స్పాట్ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు



**సాక్షి, సిటీబ్యూరో:** దోమల ద్వారా వచ్చే మలేరియా, డెంగీ వంటి వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ అప్రమత్తమైంది. వ్యాధి నివారణ చర్యల్లో భాగంగా దోమల బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలకు సిద్ధమైంది. బస్తీలు, కాలనీల్లో ప్రచారాలతో పాటు ఎక్స్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారానూ ప్రచారం చేస్తోంది. మలేరియా, డెంగీ జ్వర లక్షణాల గురించి తెలియజేస్తూ.. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు ఇంటిని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పిస్తోంది. ఇళ్లలోని కుండీలు, పాత్రల్లో నిల్వనీరు లేకుండా చూసుకోవాలని, వారానికోసారి (శుక్రవారం) డ్రైడేగా పాటిస్తూ నిల్వ నీటిని ఖాళీ చేయాలని తెలియజేస్తోంది. ఆస్పత్రుల ద్వారా అందిన సమాచారం మేరకు.. డెంగీ బాధితుల ఇళ్ల చుట్టుపక్కల ప్రాంతాల్లో (హాట్‌స్పాట్లు) దోమల నివారణ కార్యక్రమాల్లో భాగంగా యాంటీ లార్వా ఆపరేషన్లు, పైరిథ్రమ్ స్ప్రే కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇప్పటివరకు 191 హాట్‌స్పాట్లలో ఈ పనులు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ హాట్‌స్పాట్లలో 345 మంది డెంగీ బారిన పడగా, ఒకరికి మలేరియా సోకినట్లు గుర్తించారు. డెంగీ బారిన పడ్డ ఇళ్ల పరిసరాల్లోని ఇళ్లలో దోమల నివారణ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. వైద్య శిబిరాల్లో బాధితులకు ఉచితంగా మందులు సైతం పంపిణీ చేస్తున్నట్లు జీహెచ్‌ఎంసీ పేర్కొంది. దోమలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించిన ప్రాంతాల్లో దోమల వ్యాప్తి కట్టడికి ఫాగింగ్‌తో పాటు ఆయిల్‌బాల్స్, గంబూసియా చేపలు వదులుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

**దోమల తీవ్రత ప్రాంతాల గుర్తింపు..**

జీహెచ్‌ఎంసీ పరిధిలో రాష్ట్ర వైద్యశాఖ, జీహెచ్‌ఎంసీ సంయుక్తంగా గుర్తించిన దోమల తీవ్రత ఎక్కువగా ఉన్న 108 వార్డులు, 465 కాలనీల్లో కూడా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు 175 వైద్య శిబిరాలు నిర్వహించగా, ఈ నెల 15వ తేదీ వరకు వాటిని నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. నగర వ్యాప్తంగా 68,434 ఇళ్లలో సర్వే చేయగా 43 నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించారు. చెరువుల వద్ద, మూసీ పరిసరాల్లోని 24 చోట్ల యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించారు. ఇప్పటి వరకు మొత్తం 13,721 ఇళ్లలో, 118 పాఠశాలలు, 12 కళాశాలల్లో ఇండోర్ రెసిడ్యుయల్ స్ప్రే చేయడంతో పాటు 62 లొకేషన్లలో 365 ఆయిల్ బాల్స్ విడుదల చేసినట్లు జీహెచ్‌ఎంసీ పేర్కొంది.



**ముందస్తు అవగాహన..**

సీజనల్ వ్యాధుల నిరోధక చర్యల్లో భాగంగా చికున్‌గున్యా, డెంగీ వ్యాధుల గురించి పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో పాటు జీవశాస్త్ర ఉపాధ్యాయులకు సైతం దోమల నివారణ, దోమల వల్ల వచ్చే వ్యాధుల లక్షణాలు, చికిత్స విధానం గురించి అవగాహన కల్పించినట్లు జీహెచ్‌ఎంసీ తెలిపింది. గ్రేటర్ వ్యాప్తంగా ఉన్న 4846 కాలనీల్లో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధుల సహకారంతో ఒక్కో కాలనీలో ముగ్గురు నలుగురికి బాధ్యతలు అప్పగించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొంది. కాలనీల్లో అవగాహన కల్పిస్తున్న వలంటీర్లను జీహెచ్‌ఎంసీ హీరోస్‌గా గుర్తించినట్లు పేర్కొంది. అవగాహన చర్యల్లో భాగంగా కరపత్రాలు, స్టిక్కర్లు పంపిణీ చేసినట్లు తెలిపింది.



### సిటీలో 'దొంగ పోలీసుల'పై కఠిన వైఖరి

- మెమోలు, సస్పెన్షన్లు, అరెస్టులు సైతం
- డిటెక్టివ్ డిపార్ట్‌మెంట్ ప్రక్షాళన
- 81 మంది సిబ్బంది బదిలీ
- 51 మంది ఇన్‌స్పెక్టర్లకూ స్థానచలనం

# కట్టుతప్పితే కటకటాలే!

**సాక్షి, సిటీబ్యూరో:** ఇంటర్‌సెప్టార్ వాహనంలో ఉండే హోంగార్డు ముద్దం శ్రీనివాస్ కేబీఆర్ పార్క్‌లో స్నేహితులు, ప్రేమ జంటల్ని లక్ష్యంగా చేసుకుని బెదిరింపు వసూళ్లకు పాల్పడ్డాడు. దీనికోసం యాదగిరి అనే బ్రోకర్‌ను నియమించుకున్నాడు. ఇటీవల ఫిర్యాదు అందుకున్న బంజారాహిల్స్ పోలీసులు ఈ ఇద్దరినీ అరెస్టు చేశారు.

- నగరంలో సెల్‌ఫోన్లు స్నాచింగ్ చేయడానికి ఉత్తరాది నుంచి వస్తున్న ముఠాలు అనేకం ఉన్నాయి. ఇలా బిహార్ నుంచి వచ్చిన ఓ ముఠాకు ముగ్గురు పోలీసులు సహకరించారు. దీంతో పంజగుట్ట పోలీసులు ఈ ముఠాతో పాటు గాంధీనగర్ ఠాణా హోంగార్డు కె.అశోక్, కానిస్టేబుల్ పి.సోమన్న, సైఫాబాద్ కానిస్టేబుల్ సాయిరామ్‌ను కటకటాల్లోకి పంపారు.
- 'చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారి ఏదైనా నేరం చేస్తే.. ఆ నేరానికి సంబంధించి సాధారణ వ్యక్తులకు విధించే శిక్ష కంటే ఎక్కువ శిక్ష వేయాలి' అనేక సందర్భాల్లో న్యాయస్థానాలు పునరుద్ఘాటించిన అంశమిది. దీన్ని పరిగణనలోకి తీసుకున్న సిటీ పోలీసు ఉన్నతాధికారులు తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులు, సిబ్బందిని అరెస్టు చేస్తున్నారు. గడిచిన వారం రోజుల్లోనే ఇద్దరు కానిస్టేబుళ్లు, మరో ముగ్గురు హోంగార్డులు కటకటాల్లోకి వెళ్లారు. అక్రమ ఫోన్ ట్యాపింగ్, ప్రజాభవన్ వద్ద రోడ్డు ప్రమాదం కేసుల్నీ కలిపితే అరెస్టు అయిన అధికారులు, సిబ్బంది సంఖ్య పది దాటేసింది.

**గతానికి భిన్నంగా కఠిన చర్యలు..**

క్షేత్ర స్థాయిలో ప్రభుత్వానికి తొలి ప్రతినిధులుగా ఉండేది పోలీసులే. ఈ నేపథ్యంలో క్రమశిక్షణ కలిగి ఉండాల్సిన విభాగాల్లో దీన్ని మొదటిదిగా పరిగణిస్తారు. ఈ అధికారులు, సిబ్బందికి ఎన్ని అధికారాలు ఉంటాయో... విధి నిర్వహణ అంత సున్నితంగా ఉంటుంది. తమకు ఉన్న అధికారాలు, హోదా తదితరాలను దుర్వినియోగం చేస్తూ వివాదాస్పదమయ్యే వాళ్లూ ఎక్కువగానే ఉంటారు. ఒకప్పుడు ఏ స్థాయి ఆరోపణలు వచ్చినా, వాటి తీవ్రత ఎలా ఉన్నా బదిలీ వేటు వేయడమో, హెడ్-క్వార్టర్స్‌కు అటాచ్ చేయడమో చేసేవాళ్లు. ఉన్నతాధికారులు చాలా వరకు మెమోలు, చార్జ్‌మెమోలు, సస్పెన్షన్ల వరకే వెళ్లేవాళ్లు. ఇది కొన్ని సందర్భాల్లో క్షేత్రస్థాయి అధికారులకు అలుసుగా మారింది. దీంతో ప్రస్తుత ఉన్నతాధికారులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం, సివిల్ వివాదంల్లో తల దూర్చడం, మామూళ్ల వసూళ్లు తదితర అంశాల్లో ఈ చర్యలు తీసుకుంటున్నారు. ఇంతకు మించి తీవ్రమైన ఆరోపణలు వస్తే మాత్రం ఆధారాలు సేకరించి, కేసులు నమోదు చేసి, అరెస్టు చేస్తున్నారు.

**డిటెక్టివ్ డిపార్ట్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి..**

నగర పోలీసు విభాగానికి గుండెకాయ వంటి డిటెక్టివ్ డిపార్ట్‌మెంట్‌పై (డీడీ) నగర కొత్వాల్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు. సుదీర్ఘకాలంలో ఇక్కడ పని చేస్తున్న, విధి నిర్వహణలో అలసత్వం వహిస్తున్న, ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని ఈ విభాగానికి దూరం పెట్టాలని ఆయన నిర్ణయించారు. ఈ నేపథ్యంలోనే డీడీ అధీనంలోని సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌లో (సీసీఎస్) పని చేస్తున్న 81 మంది కానిస్టేబుళ్లు, హెడ్-కానిస్టేబుళ్లను ఒకేసారి బదిలీ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. వివిధ ఠాణాలు, ప్రత్యేక విభాగాల్లో పని చేస్తున్న 16 మందికి సీసీఎస్‌లో, 22 మందికి సైబర్ క్రైమ్ పోలీసుస్టేషన్‌లో పోస్టింగ్స్ ఇచ్చారు. మరోపక్క నగరంలోని పోలీసుస్టేషన్లు, వివిధ విభాగాల్లో పని చేస్తున్న 51 మంది ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ కొత్వాల్ శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో కొందరు అధికారులను నగరం నుంచి బయటకు పంపిస్తూ మల్టీజోన్-2కు అటాచ్ చేశారు.

**ఇన్‌స్పెక్టర్లలో కీలక పోస్టింగ్స్ ఇవి**

| అధికారి | బదిలీ అయిన స్థానం |
|---|---|
| టి.జ్యోత్స్న | మహిళా ఠాణా (సెంట్రల్ జోన్) |
| ఎస్.మోహన్‌రావు | ఫలక్‌నుమా (ట్రాఫిక్) |
| జి.సంతోష్‌కుమార్ | టాస్క్‌ఫోర్స్ |
| ఎల్.రమేష్ నాయక్ | రెయిన్‌బజార్ |
| జి.శ్రీనివాస్ | మధురానగర్ |
| ఎస్.బోస్‌కిరణ్ | పంజగుట్ట (ట్రాఫిక్) |
| జి.రాంబాబు | ముషీరాబాద్ |
| కె.సత్యనారాయణ | సంతోష్‌నగర్ |
| జి.నరేష్ | గోపాలపురం |
| కె.సునీల్ | కుల్సుంపురా |



### బెదిరింపు కేసులో హోంగార్డు అరెస్టు

**బంజారాహిల్స్:** టాస్క్‌ఫోర్స్ పోలీసులమంటూ ఓ పాన్ డబ్బా యజమానిని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన ఘటనలో హోంగార్డుతో పాటు మరొకరిని బంజారాహిల్స్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు.. బంజారాహిల్స్ రోడ్డునెంబర్-2లోని అన్నపూర్ణ స్టూడియో ఏడెకరాల ప్రాంతంలో శ్రీకాంత్ అనే వ్యక్తి ఎనిమిది నెలలుగా పాన్ డబ్బా నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గురువారం రాత్రి ఆయన పాన్ డబ్బా వద్దకు బైక్‌పై ఇద్దరు యువకులు వచ్చారు. తాము టాస్క్‌ఫోర్స్ పోలీసులమన్నారు. నువ్వు గుట్కా అమ్ముతున్నావనే సమాచారం వచ్చిందని, తనిఖీలు చేయాలని బెదరగొట్టారు. కేసు నమోదు కాకుండా ఉండాలంటే రూ.5 వేలు ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. శ్రీకాంత్‌తో పాటు ఆయన సోదరు డు చంటికి వీరి వ్యవహారంపై అనుమానం వచ్చి నిలదీశారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి వచ్చి నిందితులిద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్‌నని చెప్పిన వ్యక్తి సైబరాబాద్ ఎస్‌ఓటీలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న బదుల్లాగా గుర్తించారు. అలాగే ఎస్ఐనని చెప్పిన వ్యక్తి నర్సారెడ్డి ఏదైనా వ్యాపారం పెట్టుకుందామని ఇలా అడ్డదారుల్లో ఈజీ మనీ కోసం హోంగార్డు బదుల్లాతో చేతులు కలిపినట్లుగా తేలింది. నిందితులిద్దరినీ శనివారం రిమాండ్‌కు తరలించినట్లు బంజారాహిల్స్ పోలీసులు పేర్కొన్నారు.



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న బండి సంజయ్ తదితరులు

## భారతీయ సంస్కృతి జీవనది వంటిది

**కేంద్ర మంత్రి బండి సంజయ్**



**ఖైరతాబాద్:** భారతీయ సంస్కృతి గలగలా పారే జీవనది వంటిదని.. అర్థం పర్థం లేని అంశాలతో మన సంస్కృతిని దెబ్బతీసే కుట్ర చేస్తున్నారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ ఏడాది నవంబర్‌లో నగరంలోని శిల్పకళా వేదికలో నిర్వహించనున్న లోక్ మంథన్ సన్నాహక బ్రోచర్‌ను శనివారం సాయంత్రం జలవిహార్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలపై దాడి చేస్తూ సమాజంలో చీలికలు తెచ్చేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ తరుణంలో సమాజాన్ని ఏకం చేస్తూ భారతీయ విలువలు పెంపొందించేందుకు ప్రజ్ఞాభారతి ఆధ్వర్యంలో లోక్ మంథన్ పేరుతో చేస్తున్న కార్యక్రమాలు ఎంతో అభినందనీయమన్నారు. ఈ ఏడాది నవంబర్ 21 నుంచి 24 వరకు నగరంలోని శిల్పకళా వేదికలో లోక్ మంథన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజ్ఞాభారతి ఫౌండర్ హనుమాన్ చౌదరి, బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ మాట్లాడుతూ.. భిన్నత్వంలో ఏకత్వం అనే భారతీయ తత్వాన్ని మరింత బలోపేతం చేయడం అందరి లక్ష్యమన్నారు. విద్యావేత్తలు, ఆలోచనాపరులు, తత్వవేత్తలు, పరిశోధకులు, కళాకారులు, మేధావులు తమ ఆలోచనలు పంచుకునేందుకు లోక్ మంథన్ ఒక వేదిక కావడం గొప్ప విషయమన్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, మాతా అమృతానందమయిలను లోక్ మంథన్ కార్యక్రమానికి హాజరవుతారని ప్రజ్ఞాభారతి సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ప్రజ్ఞా ప్రవాహ్ కన్వీనర్ నందకుమార్, పద్మశ్రీ కొండప్ప, సువిద్యామృత ప్రాణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జానపద కళా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



# సాక్షి సండే క్లాసిఫైడ్స్

## BIRTHDAY GREETINGS

Happy Birthday



1st Happy Birthday Little Darling
**Avyanshi**
with love
Padmaja, Narasimha Rao- Nani,Thatha
Pramela, Venkataramana- Ammamma, Thatha
Samanvi, Shravani, Sreenath
Nikitha, Raghu- Mother Father

## Education

■ TYPEWRITING & SHORTHAND EXAMINATIONS, LAST DATE FOR PAYMENT OF EXAM FEES: 12.08.2024, N.MD.ISAQ, B.Com, SEH, STH, TTH, TEHS & PGDCA, Retd.Gazetted Officer & Experience holder of 17 Govt. Depts., /Principal. JAAGRUTI COMPUTER TYPE & SHORT HAND INSTITUTE, Recognised by Govt., Kurnool - 518002. Mobile: 9440292537. [L-796520]

## Real Estate

■ గుంటూరు సిటీలో గోరంట్ల,లాం,JKCరోడ్ ఇన్నర్‌రోడ్,వెనిగండ్ల,పెదకాకాని,నంబూరు,కాజ మంగళగిరి, తాడికొండ రాజధానిలోని ప్లాట్లు అమ్ముదలచినవారు సంప్ర: 9948779955 [G-9309]

## BUILDING & CONSTRUCTION

■ SVS Building & Construction కస్టమర్ ఛాయిస్‌తో 100% వాస్తుతో హౌస్ కన్‌స్ట్రక్షన్ చేసి ఇవ్వబడును. సంప్రదించండి: 8142364118 [H-800442]

## COMMERCIAL

■ 3300sft 1st & 3rd Flr Each Suitable for Corporates, Institutions & Offices Above Kalyan Jewellers Opp: Fruit Market Dilsukhnagar. Ph: 9949242508,9908019465 [H-778953]

## FLAT FOR SALE

■ Mallapur / Nacharam GHMC Approved New 3 BHK Flats For Sale, Ready to Move, Power Back Up CC TV, Solar Fencing. No GST. Call: 9618966699 [H-778961]

■ Brand New Flats For Resale. Gated Communities. Near Habsiguda, ECIL, Cherlapally, Yapral. Many Options For Every Budget. Call Now. Ph: 08069045555 [HA-462]

■ Dilsukhnagar Chaitanyapuri 3 BHK 2150 Sft, 2 BHK 850 Sft, 24 Hrs Water, Lift, Generator, Under Construction. Ph:9866208371, 9121868110 [HA-98045]

■ Kothapet New Constructed 3BHK Flats For Sale 1458 sft. In Peacefull Locality, RERA Approved & Vastu. Ph : 6309135564 [H-778941]

■ Manikonda Opp. Panchavati, 4 BHK 2500 Sft. Posh classic Duplex Flat, W/F, Ready 2 House Warming. Ph: 9949696866 [HA-98129]

## HOUSE FOR SALE

■ G+3 Floors, Indp House 194 Sqyds, Dharani Nagar, Near Allwyn Colony, Phase-2, Kukatpally No Brokers Ph: 9440238321, 8074063565 [H-778954]

■ Tellapur - Villa For Sale & Manikonda - House For Sale 200 & 267 Sqryds, Genuine Buyers Only Call: 9989975155, Dynamic Realtors, Jubileehills [HA-3809]

## LAND FOR SALE

■ 26 ఎకరములు @ స్టేషన్ ఘనపూర్‌లో High Way ఫేసింగ్‌కి అమ్మకమునకు కలవు. 100% క్లియర్ టైటిల్. ఫోన్: 9959910909 [H-804853]

■ 1 ఎకరం వ్యవసాయ భూమి (బోర్‌వెల్ కలదు) షాబాద్ (మ), రంగారెడ్డి (జి) నందు అమ్మకమునకు కలదు. (క్లియర్ టైటిల్). ఫోన్: 9014202792 [HA-32481]

■ విజయవాడ to హైదరాబాద్ హైవే ఫేసింగ్ కమర్షియల్ ల్యాండ్ 4 ఎకరాలు కలదు. ఐకానిక్ బ్రిడ్జికి 300 మీటర్స్‌లో కోర్ కేపిటల్ అమరావతికి 7 కి.మీ దగ్గరలో సంప్ర: 9347756501 [N-1263943]

■ కమర్షియల్ & మెయిన్ రోడ్ ఫేసింగ్ 214 గజాల ప్లాటు అమ్మబడును @ మహేశ్వరం. DTCP ఫైనల్ అప్రూవల్. రూ. 22 లక్షలు Total. ఫోన్: 9966521191 [H-800445]

## PLOT FOR SALE

■ 400 చ.గ. నార్త్ & వెస్ట్ కార్నర్ ప్లాట్ (స్థలం). రామోజీ ఫిలింసిటీ ORR మధ్య హైవేకి దగ్గర క్లియర్ టైటిల్‌తో అమ్మబడును. ఫోన్: 9866984584, 9966572996 [HA-32732]

## PLOTS FOR SALE

ఫ్లాష్... ఫ్లాష్... యాదాద్రిలో కస్టమర్ మేళా YTDA లేఅవుట్‌లో యాదాద్రి మున్సిపాలిటీ పరిధిలో స్వామివారి టెంపుల్‌కు అతి సమీపంలో తక్షణమే ఇల్లు కట్టుకోవడానికి అనువైన లేఅవుట్. బ్యాంక్ లోన్ సదుపాయం, పోలీస్ కమిషనరేట్ & యాదాద్రి ఆర్టీసీ డిపో ప్రక్కన. పెట్టిన పెట్టుబడి అతి త్వరలోనే రెండింతలు అయ్యే అవకాశం కలదు. 9866608313, 9849178880

■ షాద్‌నగర్ @ కేశంపేట్‌లో DTCP లేఔట్‌లో, ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 40 EMI పద్ధతిలో 75 గజాల ఓపెన్ ప్లాట్స్ కలవు. నెలకు 10 వేలు మాత్రమే డైరెక్ట్ కంపెనీ ఆఫర్. సైట్ విజిట్ కొరకు. 9949695027 [HA-474]

■ బెంగళూరు హైవే కొత్తూరు, షాద్ నగర్, రంగారెడ్డి గూడ దగ్గరలో, గేటెడ్ కమ్యూనిటీలో ఓపెన్ ప్లాట్లు కేవలం గజం (HMDA) Rs.15,000/- & (DTCP) ప్లాట్లు. Rs.10,000/-స్పాట్ రిజి॥. ఫోన్: 8500140949 [H-796663]

■ VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. బందరు రోడ్డు, గన్నవరం, నున్న, కంచికచర్ల శ్రీగంధం, ఎర్రచందనం మొక్కలతో చ॥గ॥ 1,900/- నుండి 18,500/- ఇళ్ళ ప్లాట్స్, ఫామ్‌హౌస్ ప్లాట్ సెంట్ 1,90,000/- సంప్ర: © 78934 21245 [B-58]

■ 1200 Sq. Yards Plot at Defence Colony, Hayathnagar, LB Nagar, Hyd. Very Near to Vijayawada H/W 3-Side Road, HMDA Approved Colony. Ph: 9676563493, 9705129574 [H-32744]

■ Farm House Plots Land For Sale at Aziz Nagar Moinabad 1210 Sq.yds (10Guntas) North Facing Gated, Boundary Wall, Borewell and Light Transformer. Fully Developed Area, Opposite JPL Function Hall at Aziz Nagar, Moinabad Just 4 km Appa Junction. Ph: 9396484990 [H-14426]

■ Greenville's Lorven County, Highway Facing @ Mumbai Highway DTCP & RERA Gated Project. @ Sadashivpet. 8247640552/6304702495 [HA-469]

■ Maheshwaram (Ai City), 605 sq.yds (5 Guntas), Well-Developed Farm Plots, BT Road Face, Spot Regt. MS Reddy: 9966415599 [HA-5009]

■ 300 sy, P & T Colony Suncity E / F With Boundary Wall, Excellent Location, For Immd Sale. Serious Buyer's only, NRI Preferred, No Brokers. 9246169980, 9959279263 (W/app) [HA-32482]

■ Shadnagar Burgula Vill. NH-44, Bangalore Highway DTCP / RERA Apprd. Villa Open Plots Per Sq.Yd: 10499/- With All Modern Develped. Bank Loans. Ph: 9100074143 [H-796329]

■ 1 Acre, 1/2, 1/4 Acre, 5 Guntas - Farm Plot For Sale @ Nedunur - Kandukur- Srisailam Highway. Cont: 9849692493 [HA-796330]

■ Malkapur, SangaReddy, 200 Sqyd, E/F, 2 km-Bombay H/Way, 100 Feet From Main Road, Excellent Location, Surrounded by New Homes Construction. Rs. 25000/- per Sqyd Serious Buyer only. NRI Preferred. 9959279263 (WA), 9246169980 [HA-32474]

## Services

■ RZ Interior / Construction Carpenter Cuboids, Door, Sofa, Flat Interior, Moulder Kitchen, Wall Painting, Water Proofing, Interior Cleaning. Ph: 7330678327 [HA-14429]

## FOR SALE

■ 3 BHK Luxury Flat, N/F 93 Sq.yds U/S with 2 Car Parking, 10 yr old, Anand Nagar, Khairthabad (Near Banjara Hills), 1.5 Cr. Ph: 9989152200 [HA-19435]

■ Ladies Clothes Store & Khanganhall Including Furniture is Available for Sale in Ramanthapur Opp T.V. Studio Call: 9177448875 [H-776957]

## ASTROLOGY

■ కేరళ అగస్త్యనాడి జ్యోతిష్యం వ:వి.కృష్ణ స్వామి కేరళ బెంగాలీ మళయాళం నాగసాధు విద్య నుండి (స్త్రీ.పు) వివాహం, ఏరకమైన కఠిన నిఘాడ కష్టతర గుప్త సమస్యలకు శాశ్వత పరిష్కారం. సంప్ర॥ 9972226274 [Y-784299]

## BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్:9100329739 [H-800444]

## BUSINESS OFFER

■ Money Mantra కుటుంబసభ్యులకు ఒక మంచి అవకాశం నెలకు మీరు ఒక లక్ష రూపాయలు సంపాదించవచ్చు మీ ఫోన్ Contact, మీ What's up Status Use చేసుకొని, ఫోన్: 6302280020 [H-796620]

■ మంచి రన్నింగ్‌లో ఉన్న Biscuits Chikki హోల్‌సేల్ బిజినెస్ చేయడానికి Investment Partner కావలెను. సంప్ర: 9603232008 [H-778846]

■ DL Foods లో 50 వేలు నుండి 5 లక్షలు వరకు పెట్టుబడిపెట్టండి అధిక లాభాలు పొందండి. పార్ట్ టైమ్ లేడీ ఆఫీస్‌లో పని చేయుటకు. ఫోన్: 9573054226, 9618915396 [HA-32735]

■ మీ Mobile Use చేసుకొని 9 Types డిజిటల్ టెలికాలింగ్ చేయుటకు స్త్రీ/పు కావలెను. నెలకు అధిక ఆదాయం సంపాదించవచ్చు. పార్ట్ టైం/ఫుల్ టైం. ఫోన్: 9128245456 [H-783060]

■ కొత్త ప్రొడక్ట్ తల్లిస్వర్ణ స్లిపింగ్ హెల్‌మెంట్స్, పెట్టుబడి పెట్టండి అధిక ఆదాయం పొందండి. జిల్లాల వారిగా మార్కెటింగ్ చేయుటకు ఆసక్తి గలవారు సంప్ర॥ 9010691406. [M-1185379]

## CHITS & DEPOSITS

■ కవీంద్ర, శ్రీరామ్ చిట్ ఫండ్‌లో 1 లక్ష నుండి 25 లక్షల Vacant & ఫ్రెష్ చిట్స్ కలవు. ఫైనాన్స్ సౌకర్యం కలదు. ఫోన్: 9492027245, 6309527694 [H-782706]

■ కపిల్ చిట్స్ (Since 44 years) లో 10, 25లక్షలు, 30లక్షలు, 50లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. Vacant + చిట్స్ కలవు. సంప్ర: 8464919899 [H-782758]

## PERSONAL CARE

## CHANGE OF NAME

■ I, Mummadi Rajesh Chary S/o Mummadi Sudharshan Chary R/o 4-8-39/2, Puttibowli, Gowliguda, Sultan Bazar, Nampally Hyderabad - 500012, have changed my name to Ashwinraj Chary Mummadi for all purposes [DA-11659]

■ I, Shaik Khaja Miya S/o late. Shaik Yousuf Miya R/o 1-22, Kowdipalli Mandal, Sommakkapet, Medak Dist, Telangana - 502314, have changed my father name to Shaik Khaja Miya S/o Shaik Yousuf Ali. [DA-11660]

■ I, Bishnupriya Pal W/o Jayadevpal, R/o H.No. 34-4/7/1, Raghavendra Colony, Sainikpuri, Malkajgiri - 500094, T.S., Changed my name from Priya Bishnu to Bishnupriya Pal [H-782763]

## OLD AGE HOME

■ వృద్ధులు, Rtd ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్. ఉప్పల్ మరియు ECIL-కీసర రోడ్, చీర్యాల్ 'x' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083 [H-778845]

## TOURS & TRAVELS

■ 28/9 రామేశ్వరం, అరుణాచలం, శ్రీరంగం 22 యా, 10 రో. *19/10-8 జ్యోతి, 5 ద్వార 13 రో. * నవంబరులో కాశీ, నేపాల్, ముక్తినాథ్ 13 రో. *5/12 కాశీలో 9 ని, *21/1 గంగాసాగర్, గౌహతి, బైద్యనాథ్ 12 రో. భాస్కర రావు. 9848486847 [HA-14427]

■ బోగత వాటర్ ఫాల్స్, రామప్ప, వేయి స్తంభాల గుడి, వరంగల్ పోర్ట్, భద్రకాళి, లక్నవరం 23/8న 2 రో॥ యాత్ర. రూ. 3500/- SKVM టూర్స్ & ట్రావెల్స్. 7032000178 [HA-16321]

■ 14/10/24 ఉజ్జయిని, సోమనాథ్, 4 జ్యోతి". 17/11 రామేశ్వరం యాత్ర. 5/12 కాశీలో 9 నిద్రలు. జనవరి 20 పూరి, కలకత్తా, వైద్యనాథ్, కామాఖ్య యాత్ర. జంగం శ్రావణ్ స్వామి. ఫోన్: 9704841370, 9491010560 [HA-14402]

## Wanted

■ లేడీ టెలికాలర్స్ / రిసెప్షనిస్ట్, లేడీ మేనేజర్లు, లేడీ వంట మనుషులు ప్రముఖ రైస్ ఎక్స్‌పోర్ట్ కంపెనీకి అర్జెంట్‌గా కావలెను. MCA, MBA, బి.టెక్, ఎం.టెక్, CA, డిగ్రీ, ఇంటర్, 10th. జీతం: 15-45 వేలు. డైరెక్ట్: 9989682256 [HA-2264]

■ మా నూతన కార్పొరేట్ సంస్థ నందు గృహిణులు, రిటైర్డ్ / VRS, డిస్ట్రిబ్యూటర్, చిట్స్ / పోస్టల్ / మ్యూచువల్ ఫండ్ ఏజెంట్లు, టెలికాలర్స్, మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. ఫోన్: 9391603334 [H-782759]

■ సిట్టింగ్ జాబ్స్: ఇంట్లో కూర్చుని టెలికాల్స్, టైపింగ్, యాంకర్స్, వెబ్‌సైట్, సోషల్ మీడియా హోస్టింగ్ ఆ-బాయ్, డ్రై., సూ॥వైజర్స్, ఆయాలు, హెల్పర్స్, గార్డెన్ వర్కర్స్ Age: జీ: 10K-18K ఫ్రీ హాస్టల్. 9505288777 [H-796621]

■ కొత్తగా కడుతున్న బిల్డింగ్‌లో గ్యాస్ పైప్ లైన్ వేయుట కొరకు బిల్డింగ్‌లు బిల్డింగ్ తిరిగి ఆర్డర్లు బుక్ చేయుటకు ఫీల్డ్‌వర్క్ స్త్రీ/పు కావలెను. పార్ట్+ఫుల్ టైం, వ: 19-55 సం॥లు. జీ: 28000/-, 91000/-. ఫోన్: 8121577429 [HA-16320]

■ MNC CO. అకౌంటెంట్స్, జీ: 30K, హెల్పర్స్: 18 వేలు, సూ॥వైజర్స్ & ITI/ డిప్లొమా: 25K, క్యాటరింగ్ బాయ్స్: 21 వేలు. ఫ్రీ రూమ్, మీల్స్. ఫోన్: 8466882075, 7702007619 [H-782707]

■ జీడిమెట్ల మెస్‌లో పని చేయడానికి వంట మాస్టర్ & టిఫిన్ మాస్టర్ కావలెను. సంప్ర: 9848454499, 8367679977 [H-796189]

■ మైలార్ దేవుపల్లి, చంద్రాయన్ గుట్ట ఏరియాలో ప్రముఖ ఎలక్ట్రానిక్ షోరూం కొరకు హెల్పర్స్ కావలెను. 9గం॥ డ్యూటీ ESI+PF+జీతం. సంప్ర: 9032153413 [H-796334]

■ అర్జెంటుగా సెక్యూరిటీగార్డ్స్ కావలెను. నాంపల్లి, చార్మినార్, (ఫతే దర్వాజ), మౌలాలి, మణికొండ. జీతం: 12,000-14,000/-, రూం. ఫోన్: 8331837003 [HA-14423]

■ సెక్యూరిటీ గార్డ్స్ / సూపర్‌వైజర్స్ ప్రముఖ అపార్ట్‌మెంట్ అమీర్‌పేట్, లాల్‌బంగ్లా బస్టాప్ దగ్గర. పని కొరకు వ॥22-45 సం॥లోపు కావలెను. జీ: 14-15 వేలు. సంప్ర: 8978907070 [H-783057]

■ నూతనంగా ఆరంభించబడిన ఆఫీస్ నందు మియాపూర్, కూకట్‌పల్లి, LB నగర్, ఉప్పల్‌లలో ఆఫీస్ సిబ్బంది & మార్కెటింగ్ సిబ్బంది కావలెను. జీ॥ (15-40K)+ఇన్సె. ఫోన్: 8919322740/8247744144 [H-778956]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీతం 18K ఫోన్: 9160900024, 9640400073 [H-796264]

■ వంట, ఇంటి పనికి, పిల్లలను, వృద్ధులను, పేషెంట్స్‌ని చూసుకోవడానికి, కేర్‌టేకర్స్, ఆయాలను మీ ఇంటి వద్దకు పంపబడును 20-40 సం. స్త్రీ/పు వర్కర్స్ కావలెను. ఫోన్: 6309807798, 9121099519 [H-800443]

■ జెన్యూన్ జాబ్. మీ ఇంటి దగ్గరే ఉండి పని చేస్తూ ప్రతిరోజు మంచి సంపాదన సంపాదించుకోవచ్చు నో టార్గెట్స్. ఫోన్: 8466907069, 9505627687, 8886664991 [HA-15764]

■ ప్రముఖ విద్యాసంస్థకు మేల్ మార్కెటింగ్ ఇన్‌ఛార్జ్ కావలెను. Age Below 40 years. Salary upto: 30000/- పనిచేయు స్థలం అమీర్‌పేట, హైదరాబాద్. Please Contact: 92487 33323 [G-5591]

■ 20 సం॥లోపు యువకులు హెల్పర్లు (హౌస్ కీపింగ్)గా కావలెను. (SSC, 9000/- P.M) దిల్‌సుఖ్‌నగర్. ఫోన్: 9000779933 [HA-2894]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 04040123376 [H-800440]

■ టోలిచౌకిలో ఫంక్షన్ హాల్ కొరకు వాచ్‌మెన్ ఫ్యామిలీతో అర్జెంట్‌గా కావలెను. రూమ్ సౌకర్యము కలదు. సంప్రదించండి: 8919128445 [HA-14428]

■ Wanted Store Assistant / Delivery Boy, Sales Executive.Sri Balaji Enterprises, Balanagar. Ph: 9247109579, 8143512211 [H-796265]

■ Req Female Tele Callers For car insurance IDPI Colony, near Jagadgirigutta. Good Salary + Inc. 9.45am-5.45pm. Ph: 9014791762 [HA-32734]

■ Wanted Booking Executives & Vehicle Drivers From Parcel Service Co. Good Salary, Uppal, Amberpet, Chikkadpally, Secunderabad. Call: 9248129700 [H-778960]

■ M/s Co-Ordinator, Req. Qua: Computer Knowledge Exp: 2 Yrs, Degree/B.Tech. Shalini Communi Cations. Ph: 9949158158 [H-782762]

■ EKAIVA SOLUTIONS Direct Joining Wanted Tele Callers M/F Domestic / International Voice Process. Cell: 9948966010, 9700711549 [K-1187440]

■ Wanted Sales & Marketing Executives in Medical Field for Reputed Organization TS and AP. Exp: 3-5 Yrs. Good Salary & Incentives. Ph: 9704306313 [HA-14408]

■ Accountant Wanted for Concord Drugs Ltd, Turkayamjal - Qual : B.Com / M.Com - Min. 2 years Experience. Female © 70326 40251 [B-4023]

■ Wanted Female System Operator & Accountant, and Male field executive @ Nacharam, Mallapur Ph: 9989517884, 9347454607 [HA-15778]

■ Wanted Field Officer for Renowned Security Company Salary upto 25,000/-. Fuel and Perks Incentives extra. Contact: 9885496387, 9246183006 [HA-14414]

## FACULTY TEACHERS

■ Wanted Teachers Part Time / Full Time For High School: Physics. Lower class: Eng, Science, KPHB. Contact: 8885343978, 9640944665 [HA-32727]

**గమనిక**

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు** | **జోన్ సెంటర్స్**

సాక్షి క్లాసిఫైడ్స్

3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు). ప్రతి అదనపు లైనుకు రూ. 540/-

గమనిక : ఇకపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

| | |
|---|---|
| దిల్‌సుఖ్‌నగర్ 9912348016 | రాజేంద్రనగర్ 9010202372 |
| ఎల్.బి.నగర్ 9912225475 | కూకట్‌పల్లి 9912225476 |
| తార్నాక 9010202751 | బాలానగర్ 9951602997 |
| సికింద్రాబాద్ 9010299013 | మల్కాజ్‌గిరి 9505507562 |
| చిక్కడపల్లి 9912225453 | మెహదీపట్నం 9912225468 |
| అబిడ్స్ 9705144457 | చందానగర్ 9912225453 |
| అమీర్‌పేట్ 9505507563 | ఉప్పల్ 7095250115 |

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

## ప్రముఖులను 'వేధించిన' సైబర్ నేరగాళ్ల అరెస్టు

సాక్షి, సిటీబ్యూరో: నగర మేయర్‌తో పాటు అసెంబ్లీ స్పీకర్‌ను 'వేధింపులకు' గురి చేసిన సైబర్ నేరగాళ్లను సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. మేయర్ గద్వాల్ విజయలక్ష్మికి చెందిన వీడియోలను అసభ్యకరంగా మార్ఫింగ్ చేసిన ఓ వ్యక్తి ఇటీవల వైరల్ చేశాడు. దీనిపై కేసు నమోదు చేసుకుని సాంకేతికంగా దర్యాప్తు చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన చామకూరి లక్ష్మణ్ బాధ్యుడిగా తేల్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి బల్కంపేట ఎల్లమ్మ తల్లి ఆలయంలో వద్ద ఉన్న వీడియోలను ఓ సినిమా సన్నివేశానికి సంబంధించి అసభ్యకర ఆడియోను జోడించిన ఇతగాడు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. దీన్ని మరికొందరు వైరల్ చేశారు. లక్ష్మణ్‌ను అరెస్టు చేసిన పోలీసులు మిగిలిన వారి కోసం గాలిస్తున్నారు. కాగా లక్ష్మణ్‌కు శనివారం నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇక తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై సోషల్‌మీడియాలో అనుచిత వాఖ్యల పైనా మరో కేసు నమోదైంది. తాజా అసెంబ్లీ సమావేశాల్లో స్పీకర్ మాట్లాడిన వీడియోలను సేకరించిన కేటుగాళ్లు స్పీకర్ పై అనుచిత వాఖ్యలు జోడిస్తూ కించపరిచే విధంగా పోస్టులు పెట్టారు. ఈ పని చేసిన వికారాబాద్ మోమిన్‌పేటకు చెందిన విజయ్ కుమార్‌ను అరెస్టు చేశారు. ఈ కేసులో మరి కొంత మందిని అరెస్ట్ చేసే అవకాశం ఉంది.

## హబీబ్‌నగర్‌లో 12 ఏళ్ల బాలిక కిడ్నాప్?

నాంపల్లి: 12 ఏళ్ల బాలిక కిడ్నాప్‌కు గురైన ఘటన హబీబ్‌నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. ఆగాపురాకు చెందిన బాలిక అదే ప్రాంతంలోని ఓ పాఠశాలలో 7వ తరగతి చదువుతోంది. కుమార్తె కనిపించకపోవడంతో తల్లిదండ్రులు హబీబ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కిడ్నాప్ కేసును నమోదు చేశారు. ఈ కేసును ఛేదించేందుకు పోలీసులు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. సీసీ కెమెరాల ఫుటేజీలు, సెల్‌ఫోన్ లొకేషన్ల గుర్తింపునకు తనిఖీలు జరుగుతున్నాయి. కిడ్నాప్‌కు గురై 24 గంటలు పూర్తయినా బాలిక ఆచూకీ లభించలేదు. పోలీసులు సైతం బాలిక కిడ్నాప్ కేసు వివరాలను గోప్యంగా ఉంచారు.

## వయోజన వ్యాక్సినేషన్ కేంద్రం ప్రారంభం

సాక్షి, సిటీబ్యూరో: బేగంపేట్‌లోని కిమ్స్-సన్‌షైన్ హాస్పిటల్‌లో వయోజన వ్యాక్సినేషన్‌కు సంబంధించి ప్రత్యేక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటైంది. ఈ కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సీఓఓ సుధాకర్ జాదవ్ మాట్లాడుతూ టీకాతో నివారించగల వ్యాధుల నుంచి రక్షణకు గాను వయోజన ఇమ్యునైజేషన్ ఉత్తమ పరిష్కారమని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ఫైజర్ ఇండియాతో చేతులు కలపడం ద్వారా తాము ఈ కేంద్రాన్ని నెలకొల్పామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. ఏవీ గురవారెడ్డి, డా.రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

**కెనరా బ్యాంక్** (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate | **రీజినల్ ఆఫీస్ హైదరాబాద్ నార్త్**
రికవరీ సెక్షన్, హైదరాబాద్, 1వ అంతస్తు, శాంతి థియేటర్ ఎదురుగా, నారాయణగూడ, హైదరాబాద్ - 500029. సెల్: 9440492936

**అమ్మకం ప్రకటన**

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు క్రింద గల చరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టుపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ వివరించబడిన చరాస్తి కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనంలోకి తీసుకోబడినవి మెసర్స్ భద్ర నేచురల్ ఫ్రూట్స్ ప్రైవేట్ లిమిటెడ్, నమోదిత కార్యాలయం: సర్వే నం.303/ఎ, పెద్దకాపర్తి, చిట్యాల (మం), నల్గొండ జిల్లా, తెలంగాణ - 508114. డైరెక్టర్లు మరియు గ్యారంటార్లు: శ్రీమతి సిహెచ్ కిరణ్మయి భర్త శ్రీ సిహెచ్ సహదేవరావు, ఇంటి నం.ఎ-9, ఎస్ఎస్‌పి క్యాంప్, సాయిబాబా [illegible]

**చరాస్తుల వివరాలు మరియు వివరణ**

హైపోథికేట్ ఫర్ అండ్ బిజినెస్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్
i) ఫ్రూట్ లిఫ్ట్ మరియు స్విస్ట్ గ్రేడింగ్ అండ్ ప్యాకింగ్ ఎక్విప్‌మెంట్ (100 కి.గ్రా/గంటకు)
ii) ఫ్రూట్ పీలింగ్ అండ్ డీకోరింగ్ ఎక్విప్‌మెంట్ (400 పండ్లు/గంటకు)
iii) ఫ్రూట్ పల్ప్ ఎక్స్‌ట్రాక్షన్ ఎక్విప్‌మెంట్ (400 పండ్లు/గంటకు)
iv) [illegible] 60 TR [illegible]
[illegible]

| | |
|---|---|
| రిజర్వు ధర: రూ.7.83.28.000/- | బయానా: రూ.78.32.800/- |

ఇ-వేలం తేది మరియు సమయం: 28.08.2024న ఉ.11.30 గం. నుండి మ. 12.30 గం. వరకు.
బయానా డిపాజిట్ చేయడానికి చివరి తేది 26.08.2024న సా. 5.00 గం.

రిజర్వుధరలో 10% బయానా మొత్తాన్ని Authorized Officer, Canara Bank పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా డిపాజిట్ చేయాలి లేదా Canara Bank, A/c No.209272434 IFSC Code: CNRB0008316 ఖాతాకు జమయ్యేలా RTGS/ NEFT/ Fund Transfer ద్వారా 26.08.2024న లేదా ఆలోగా సా.5.00 గం.లోగా డిపాజిట్ చేయాలి.

[illegible]

గమనిక: ఆస్తిని అధీకృత అధికారి ముందస్తు అనుమతితో 25.08.2024న ఉ.11.00 గం. మరియు మ.3.00 గం. మధ్య తనిఖీ చేసుకోవచ్చును.

ప్రత్యేక సూచన/ హెచ్చరిక : బిడ్డర్లు తమ స్వప్రయోజనం మేరకు చివరి నిమిషాలలో/ క్షణాలలో బిడ్డింగ్ వేయడం నివారించాలి. బిడ్డరు లేదా అమ్మకందారు పక్షాన అట్టి సందర్భంలో ఏవేని తప్పిదాలు/ వైఫల్యాలు (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) కొరకు కెనరా బ్యాంక్ లేదా సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. అట్టి క్లిష్ట స్థితిని నివారించేందుకు బ్యాకప్, పవర్ సప్లయ్ వంటి అన్ని అవసరమైన ఏర్పాట్లు/ ప్రత్యామ్నాయాలు చేసుకోవలసిందిగా మరియు అవసరమైన ఇతర ఏర్పాట్లు అన్నీ కూడా చేసుకోవలసిందిగా బిడ్డర్లను కోరడమైనది. తద్వారా అట్టి అనుకూలంగా లేని పరిస్థితులను వారు అధిగమించగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలుగుతారు.

తదుపరి వివరాల కొరకు సంప్రదించండి: చీఫ్ మేనేజర్, కెనరా బ్యాంక్, హైటెక్ అగ్రికల్చరల్ ఫైనాన్స్ బ్రాంచ్, ఫోన్: 040-23438636/ 637, సెల్: 9479940406

తేది: 09.08.2024, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

**కెనరా బ్యాంక్** (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate | **రీజినల్ ఆఫీస్ హైదరాబాద్ నార్త్**
రికవరీ సెక్షన్, హైదరాబాద్, 1వ అంతస్తు, శాంతి థియేటర్ ఎదురుగా, నారాయణగూడ, హైదరాబాద్ - 500029. సెల్: 9440492936

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**

**ఇ-వేలం తేది మరియు సమయం : 28.08.2024న ఉ.11.30 గం. నుండి మ. 12.30 గం. వరకు.**
**బయానా డిపాజిట్ చేయడానికి చివరి తేది 26.08.2024న సా. 5.00 గం.**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)తో చదువబడే, 9(1)తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ వివరించబడిన స్థిరాస్తి కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/ భౌతిక స్వాధీనంలోకి తీసుకోబడినదని, దిగువ తెలిపిన విధంగా కెనరా బ్యాంక్‌కు బకాయి ఉన్న మొత్తాలు ప్లస్ దానిపై వర్తింపజేయని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలు రాబట్టుకునేందుకు సదరు ఆస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ ఆ విధంగానే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన" విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

**1** రుణగ్రహీత(ల) పేరు: **మెసర్స్ భద్ర నేచురల్ ఫ్రూట్స్ ప్రైవేట్ లిమిటెడ్,** నమోదిత కార్యాలయం: సర్వే నం.303/ఎ, పెద్దకాపర్తి, చిట్యాల (మం), నల్గొండ జిల్లా, తెలంగాణ - 508114. **డైరెక్టర్లు మరియు గ్యారంటార్లు: శ్రీమతి సిహెచ్ కిరణ్మయి భర్త శ్రీ సిహెచ్ సహదేవరావు,** ఇంటి నం.ఎ-9, ఎస్ఎస్‌పి క్యాంప్, సాయిబాబా దేవాలయం వెనుక, హుజూర్ నగర్, నల్గొండ - 508204. **శ్రీ సిహెచ్ పి.ఎ.యస్. చౌదరి తండ్రి శ్రీ సిహెచ్ సహదేవరావు,** ఇంటి నం.ఎ-9, ఎస్ఎస్‌పి క్యాంప్, సాయిబాబా దేవాలయం వెనుక, హుజూర్ నగర్, నల్గొండ - 508204. **శ్రీ సిహెచ్ శ్రీహరి తండ్రి లేట్ సుబ్బారావు,** ఇంటి నం.18-158/1, దీక్షిత్ నగర్, హుజూర్ నగర్ మండలం, నల్గొండ - 508204. **శ్రీ ఆరబండి కృష్ణారావు తండ్రి శ్రీ వెంకట్ రామయ్య,** ఇంటి నం.ఎ-9, ఎస్ఎస్‌పి క్యాంప్, సాయిబాబా దేవాలయం వెనుక, హుజూర్ నగర్, నల్గొండ - 508204. **శ్రీమతి ఎమ్. సరిత భర్త లేట్ ఎమ్. రామగోపాల్ రావు,** ఇంటి నం.1-3-68, ఫ్లాట్ నం.203, హేమభాస్కర రెసిడెన్సీ, స్ట్రీట్ నం.6, హబ్సిగూడ, హైదరాబాద్-500007. **శ్రీ చావ సహదేవరావు తండ్రి శ్రీ చావ నారాయణ,** ఇంటి నం.ఎ-9, ఎస్ఎస్‌పి క్యాంప్, సాయిబాబా దేవాలయం వెనుక, హుజూర్ నగర్, నల్గొండ - 508204. **శ్రీ మాదతానపల్లి నర్సింహా రావు తండ్రి శ్రీ ఎమ్. వీరయ్య,** చైతన్య స్కూల్ వీధి, బస్టాండ్ దగ్గర హుజూర్ నగర్, నల్గొండ - 508204. **శ్రీమతి ఆరబండి సీతమ్మ భర్త శ్రీ వెంకట్ రామయ్య,** ఇంటి నం.ఎ-9, ఎస్ఎస్‌పి క్యాంప్, సాయిబాబా దేవాలయం వెనుక, హుజూర్ నగర్, నల్గొండ - 508204. **మెసర్స్ భద్ర నేచురల్ ఫ్రూట్స్ ప్రైవేట్ లిమిటెడ్,** ఇంటి నం.2-2-374/32/ఎ, ఫ్లాట్ నం.32, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ సాయి నగర్, రోడ్ నం.8, నాగోల్, హైదరాబాద్-500068.

**28.08.2024 నాటికి మొత్తం బకాయిలు: రూ.12,98,53,152.95 (పన్నెండు కోట్ల తొంబై ఎనిమిది లక్షల యాభై మూడు వేల నూట యాభై రెండు రూపాయల తొంబై ఐదు పైసలు మాత్రమే)** ప్లస్ దానిపై 11.10.2023 నుండి వర్తింపజేయని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలు.

**స్థిరాస్తి వివరాలు మరియు పూర్తి వివరణ ఏవేని తాకట్టు రుణభారాలతో**

ఎ) ఎస్ఆర్ఓ. సరూర్ నగర్ వద్ద నమోదైన డాక్యుమెంట్ నం.2746/2017 ద్వారా కవర్ చేయబడి చావ సహదేవరావు పేరున ఉండి ఆర్ఆర్ జిల్లా, సరూర్‌నగర్ (గ్రా) మరియు (మం), యాదవ్ నగర్, ఓం శ్రీ సాయి రెసిడెన్సీ, అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ నం.104లోని సర్వే నం.9/1/F వద్ద గల 266.67 చ.గజాలలో 25.00 చ.గజాల విస్తీర్ణం అవిభాజ్య వాటా భూమితో కలిపి కార్ పార్కింగ్‌తో కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో సహా 900.00 చ.అ. ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నం.జి-1 (ఇంటి నం.11-13-527/2/జి-1). **ఇండివిడ్యువల్ ఫ్లాట్ సరిహద్దులు: ఫ్లాట్ నం.జి-1 సరిహద్దులు: ఉత్తరం:** కారిడార్, స్టైయిర్ కేస్ మరియు ఫ్లాట్ నం.జి-2, **దక్షిణం:** ఖాళీ, **తూర్పు:** ఖాళీ, **పశ్చిమం:** ఖాళీ. **మొత్తం ఆస్తి సరిహద్దులు: ఉత్తరం:** 35 అ.వెడల్పు రోడ్డు, **దక్షిణం:** పొరుగువారి భూమి, **తూర్పు:** ఫ్లాట్ నం.105, **పశ్చిమం:** ఫ్లాట్ నం.103.

| రిజర్వు ధర | బయానా | బిడ్ పెంపుదల |
|---|---|---|
| రూ.29,03,175/- | రూ.3,00,000/- | రూ. 50,000/- |

బి) **ఆస్తి నం.(1):** ఎస్ఆర్ఓ. చౌటుప్పల్ వద్ద నమోదైన డాక్యుమెంట్ నం.3885/2015 ద్వారా కవర్ చేయబడి మెసర్స్ భద్ర నేచురల్ ఫ్రూట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున ఉండి నల్గొండ జిల్లా, చిట్యాల (మం), పెద్దకాపర్తి (గ్రా) వద్ద గల సర్వే నం.303/B లోని ఎ.00-20 గుంటల విస్తీర్ణం, పారిశ్రామిక భవనాలతో వ్యవసాయేతర భూమి. **సరిహద్దులు: ఉత్తరం:** కందిమళ్ళ శిశుపాల్ రెడ్డి మరియు ఎల్ల వెంకటేశం భూమి, **దక్షిణం:** కొండ - ప్రభుత్వ భూమి, **తూర్పు:** పి.రాజేశ్వర్ రెడ్డి భూమి, **పశ్చిమం:** 24 అ.మెటల్ రోడ్డు/ బండ్ల మార్గం **మరియు**
**ఆస్తి నం.(2):** ఎస్ఆర్ఓ. చౌటుప్పల్ వద్ద నమోదైన సేల్ డీడ్ డాక్యుమెంట్ నం.1315/2017 మరియు 6288/2017 (రెక్టిఫికేషన్ డీడ్) ద్వారా కవర్ చేయబడి చావ ప్రసన్నాంజనేయ శ్రావణ్ చౌదరి పేరున ఉండి నల్గొండ జిల్లా, చిట్యాల (మం), పెద్దకాపర్తి (గ్రా) వద్ద గల సర్వే నం.303/B లోని ఎ.02-00 గుంటల విస్తీర్ణం, పారిశ్రామిక భవనాలతో వ్యవసాయేతర భూమి. **సరిహద్దులు: ఉత్తరం:** కందిమళ్ళ శిశుపాల్ రెడ్డి మరియు ఎల్ల వెంకటేశం భూమి, **దక్షిణం:** కొండ, **తూర్పు:** పి.రాజేశ్వర్ రెడ్డి భూమి, **పశ్చిమం:** మెసర్స్ భద్ర నేచురల్ ఫ్రూట్స్ ప్రైవేట్ లిమిటెడ్ భూమి.

| రిజర్వు ధర | బయానా | బిడ్ పెంపుదల |
|---|---|---|
| రూ.4,16,94,952/- | రూ.41,70,000/- | రూ. 50,000/- |

సి) ఎస్ఆర్ఓ. చౌటుప్పల్ వద్ద నమోదైన డాక్యుమెంట్ నం.557/1979 ద్వారా కవర్ చేయబడి శ్రీమతి ఆరబండి సీతమ్మ (డైరెక్టర్ శ్రీమతి చావ కిరణ్మయి యొక్క తల్లి శ్రీ ఆరబండి కృష్ణారావు (డైరెక్టర్ శ్రీమతి చావ కిరణ్మయి యొక్క సోదరుడు) మరియు శ్రీమతి చావ కిరణ్మయి (డైరెక్టర్) పేరున ఉండి సూర్యాపేట్ జిల్లా, హుజూర్‌నగర్ (టి) వద్ద గల సర్వే నం.190/A లోని 315.00 చ.గజాల విస్తీర్ణం ఇంటి ప్లాట్‌పై నిర్మించిన నం.18-158/1 కలిగిన నివాస ఇల్లు. తరువాత ఇల్లు కూలగొట్టబడినది. **సరిహద్దులు (డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** డి.నం.18-151/2, **తూర్పు:** రోడ్డు, **పశ్చిమం:** బుచ్చి రాములు ఆస్తి మరియు డి.నం.18-177.

| రిజర్వు ధర | బయానా | బిడ్ పెంపుదల |
|---|---|---|
| రూ.32,13,000/- | రూ.3,25,000/- | రూ. 50,000/- |

డి) ఎస్ఆర్ఓ. హుజూర్‌నగర్ వద్ద నమోదైన డాక్యుమెంట్ నం.3480/2015 మరియు రాటిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నం.4458/2015 ద్వారా కవర్ చేయబడి చావ ప్రసన్నాంజనేయ చౌదరి తండ్రి సహదేవరావు, డైరెక్టర్ పేరున ఉండి సూర్యాపేట్ జిల్లా, హుజూర్‌నగర్ (టి) వద్ద గల సర్వే నం.445/AA2 లోని ఎ.00-21 గుంటలు (2541.00 చ.గజాలు) విస్తీర్ణం వ్యవసాయేతర భూమి. **సరిహద్దులు: ఉత్తరం:** మన్నెకునూరు వీర్రాజు భూమి, **దక్షిణం:** పెన్న కోటయ్య భూమి, **తూర్పు:** ఆర్ అండ్ బి హుజూర్‌నగర్ నుండి కోదాడ, **పశ్చిమం:** మోదల పిచ్చయ్య భూమి.

| రిజర్వు ధర | బయానా | బిడ్ పెంపుదల |
|---|---|---|
| రూ.2,15,98,500/- | రూ.21,60,000/- | రూ. 50,000/- |

ఇ) ఎస్ఆర్ఓ. హుజూర్‌నగర్ వద్ద నమోదైన డాక్యుమెంట్ నం.1290/2021 ద్వారా కవర్ చేయబడి చావ ప్రసన్నాంజనేయ చౌదరి తండ్రి సహదేవరావు, డైరెక్టర్ పేరున ఉండి సూర్యాపేట్ జిల్లా, వజినేపల్లి (పాత)/ పులిచింతల కాలనీ (కొత్త) (గ్రా), మేళ్ళచెరువు (పాత)/ చింతలపాలెం (కొత్త) (మం) వద్ద గల సర్వే నం.52/VU1 లోని ఎ.05-01 గుంటల విస్తీర్ణం వ్యవసాయేతర భూమి. **సరిహద్దులు: ఉత్తరం:** ఆర్ అండ్ బి రోడ్డు, **దక్షిణం:** మెసర్స్ వసంత భావన ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఎస్.రామచంద్రమూర్తి మరియు ఇతరుల భూమి, **తూర్పు:** శ్రీరామ్ రామచంద్రమూర్తి, శ్రీ రామ్ అంజనేయులు మరియు శ్రీరామ్ గోపి భూమి, **పశ్చిమం:** మందాడి వెంకట హనుంత రావు మరియు ఇతరుల భూమి.

| రిజర్వు ధర | బయానా | బిడ్ పెంపుదల |
|---|---|---|
| రూ.2,13,56,250/- | రూ.21,36,000/- | రూ. 50,000/- |

* తదుపరి వివరాల కొరకు సంప్రదించండి: చీఫ్ మేనేజర్, కెనరా బ్యాంక్, హైటెక్ అగ్రికల్చరల్ ఫైనాన్స్ బ్రాంచ్, ఫోన్: 040-23438636/ 637, సెల్: 9479940406

**2** రుణగ్రహీత పేరు: **1. మెసర్స్ సెవన్‌హిల్స్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్, ప్రొప్రైటర్: Ms.రేఖ,** గ్రౌండ్ ఫ్లోర్, 6-3-665/6, పంజాగుట్ట, హైదరాబాద్, తెలంగాణ- 500082. **2. Ms.రేఖ తండ్రి సోనార్ గణేష్,** 11-1-808/10, చిలకలగూడ, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ- 500061 (ప్రొప్రైటర్), **3. శ్రీ జి.మహేష్ బాబు తండ్రి శ్రీ గులిపల్లి చిన్నారావు,** ఇంటి నం.3-19, ఫ్లాట్ నం.203, శ్రీ బాలాజీ రెసిడెన్సీ, మదీనాగూడ, రంగారెడ్డి జిల్లా - 500049 (గ్యారంటార్).

**31.05.2024 నాటికి మొత్తం బకాయిలు: రూ.1,01,24,169/- (ఒక కోటి ఒక లక్షా ఇరవై నాలుగు వేల నూట అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే)** ప్లస్ దానిపై 01.06.2024 నుండి వర్తింపజేయని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలు.

**స్థిరాస్తి వివరాలు మరియు పూర్తి వివరణ ఏవేని తాకట్టు రుణభారాలతో**

ఆర్ఆర్ జిల్లా జిహెచ్‌ఎంసి శేరిలింగంపల్లి మండలం పరిధిలో మదీనగూడ గ్రామం వద్ద గల సర్వే నం.54/Aలోని ప్లాట్ నం.19పై 30 చ.గజాల విస్తీర్ణం అవిభాజ్య వాటా భూమితో (276 చ.గజాలలో) కామన్ ఏరియాతో సహా 1150 చ.అ. ప్లింత్ ఏరియా కలిగి ఎస్‌హెచ్ బాలాజీ రెసిడెన్సీలోని 2వ అంతస్తులో ఇంటి నం.3-19/203 కలిగిన ఫ్లాట్ నం.203 యావత్తు. **సరిహద్దులు: ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** ఫ్లాట్ నం.202, **దక్షిణం:** ఖాళీ, **తూర్పు:** కారిడార్, **పశ్చిమం:** ఖాళీ. **భూమి సరిహద్దులు: ఉత్తరం:** 50 అ.వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఫ్లాట్ నం.20, **పశ్చిమం:** ఫ్లాట్ నం.18.

| రిజర్వు ధర | బయానా | బిడ్ పెంపుదల |
|---|---|---|
| రూ.48,44,000/- | రూ.4,84,400/- | రూ. 50,000/- |

* తదుపరి వివరాల కొరకు సంప్రదించండి: చీఫ్ మేనేజర్, కెనరా బ్యాంక్, అమీర్‌పేట్ II బ్రాంచ్, ఫోన్: 040-23416798, సెల్: 9897306990

**3** రుణగ్రహీత (ల) పేరు: **1. మెసర్స్ సిక్కోలు ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్,** సి-9, 2వ అంతస్తు, బంజారా గార్డెన్స్ అపార్ట్‌మెంట్, రోడ్ నం.12, బంజారా హిల్స్, హైదరాబాద్, తెలంగాణ - 500034 **(రుణగ్రహీత), 2. శ్రీ చల్లా రమేష్ తండ్రి నాంచారయ్య చల్లా,** 2-127, అమెరికన్ హాస్పిటల్ వెనుక, కొండపల్లి, Vtc: కొండపల్లి, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521118 **(డైరెక్టర్), 3. ఇంటేటి రూపా భర్త సునీల్,** గంధం రెసిడెన్సీ భవన్, 3 న్యూ బోయిన్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ- 500011 **(డైరెక్టర్), గ్యారంటార్: రాజేశ్వరి బత్యాల్ కంకిపాటి భర్త బాల్జి,** నం.29-140/7/2/5, ఫ్లాట్ నం.25, సర్వే నం.325/1, దినకర్ నగర్, నేరేడ్‌మెంట్, మల్కాజ్‌గిరి సర్కిల్, మల్కాజ్‌గిరి మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ- 500056 **(గ్యారంటార్ మరియు తనఖాదారు)**

**31.07.2023 నాటికి మొత్తం బకాయిలు: రూ.1,48,45,938/- (ఒక కోటి నలభై ఎనిమిది లక్షల నలభై ఐదు వేల తొమ్మిది వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే)** ప్లస్ దానిపై 31.07.2023 నుండి వర్తింపజేయని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలు.

**స్థిరాస్తి వివరణ**

డైరెక్టర్ శ్రీమతి ఇంటేటి రూపా యొక్క అత్తగారు అయిన శ్రీమతి బి.కె. రాజేశ్వరి పేరున ఆస్తి కలదు, రంగారెడ్డి మరియు జిహెచ్‌ఎంసి మల్కాజ్‌గిరి సర్కిల్ పరిధిలో నేరేడ్‌మెంట్, దినకర్ నగర్ వద్ద గల ఆర్‌సిసి 960 చ.అ. ప్లింత్ ఏరియాతో సర్వే నం.325/1లో 276.0 చ.గజాలు లేదా 230.73 చ.మీటర్ల విస్తీర్ణం ప్లాట్ నం.59పై నం.29-1407/2/5 కలిగిన ఇంటి యొక్క REM. **సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి భూమి, **దక్షిణం:** రోడ్డు, **తూర్పు:** ఇంటి నం.28-143/60, **పశ్చిమం:** ఇంటి నం.28-143/58.

| రిజర్వు ధర | బయానా | బిడ్ పెంపుదల |
|---|---|---|
| రూ.1,20,66,000/- | రూ.12,06,600/- | రూ. 50,000/- |

* తదుపరి వివరాల కొరకు సంప్రదించండి: చీఫ్ మేనేజర్, కెనరా బ్యాంక్, బంజారా హిల్స్ II బ్రాంచ్, ఫోన్: 040-23350805, సెల్: 9008141666

రిజర్వుధరలో 10% బయానా మొత్తాన్ని Authorized Officer, Canara Bank పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా డిపాజిట్ చేయాలి లేదా **Canara Bank, A/c No.209272434 IFSC Code: CNRB0008316** ఖాతాకు జమయ్యేలా RTGS/ NEFT/ Fund Transfer ద్వారా **26.08.2024న లేదా ఆలోగా సా.5.00 గం.లోగా** డిపాజిట్ చేయాలి.

* బ్యాంక్‌కు తెలిసిన మేరకు ఎలాంటి తాకట్టు రుణభారాలు లేవు

గమనిక: ఆస్తిని అధీకృత అధికారి ముందస్తు అనుమతితో **25.08.2024న ఉ.11.00 గం. మరియు మ.3.00 గం.** మధ్య తనిఖీ చేసుకోవచ్చును.

**ప్రత్యేక సూచన/ హెచ్చరిక :** బిడ్డర్లు తమ స్వప్రయోజనం మేరకు చివరి నిమిషాలలో/ క్షణాలలో బిడ్డింగ్ వేయడం నివారించాలి. బిడ్డరు లేదా అమ్మకందారు పక్షాన అట్టి సందర్భంలో ఏవేని తప్పిదాలు/ వైఫల్యాలు (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) కొరకు కెనరా బ్యాంక్ లేదా సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. అట్టి క్లిష్ట స్థితిని నివారించేందుకు బ్యాకప్, పవర్ సప్లయ్ వంటి అన్ని అవసరమైన ఏర్పాట్లు/ ప్రత్యామ్నాయాలు చేసుకోవలసిందిగా మరియు అవసరమైన ఇతర ఏర్పాట్లు అన్నీ కూడా చేసుకోవలసిందిగా బిడ్డర్లను కోరడమైనది. తద్వారా అట్టి అనుకూలంగా లేని పరిస్థితులను వారు అధిగమించగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలుగుతారు.

**తేది: 09.08.2024, ప్రదేశం: హైదరాబాద్** — **అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**